# నాగారం సన్న బియ్యం లబ్ది దారులతో కాంగ్రెస్ నాయకుల సహపంక్తి భోజనం..

### పేదల పక్షపాతి మన రేవంత్ రెడ్డి.. ముప్పు శ్రీనివాస్ రెడ్డి



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీలో నివాసముంటున్న సన్నబియ్యం లబ్ధిదారులు రాగుల లక్ష్మి, గడ్డం కళమ్మ, వంగపల్లి మమత, ఆరుట్ల స్వాతి ఇంటి వద్ద సహపంక్తి భోజనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్నబియ్యం పంపిణీ పై వారి అభిప్రాయన్నీ నాగారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకొన్నారు. రేషన్ ద్వారా సన్న బియ్యం లబ్ది పొందడం కొందరి కళ. ఆ కళ నూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చారు అని లబ్ది అన్నారు. కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి సన్న బియ్యం పంపిణీ చేపట్టడం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమైందని తెలిపారు.రేవంత్ రెడ్డి పెద ల,మధ్యతరగతి పక్షపాతి, అని ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ ,మాజీ సర్పంచ్ గూడూరు అశోక్ గౌడ్,మాజీ ఎంపిటిసి పంగ ముత్యాలు, మాజీ కౌన్సిలర్లు పంగ హరి బాబు ,మాదిరెడ్డి వెంకటరెడ్డి, సుర్వీ శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ నెంబర్ కిల్లారి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనపురం కొండల్ రెడ్డి, అన్నంరాజు సురేష్,బీసీ సెల్ అధ్యక్షులు రాంగోని శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగ సంతోష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ర్యాల్య సన్నీ యాదవ్, కే రవి మనోహర్ చల్లా , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఫీజు బకాయిల పేరుతో విద్యార్థులను క్లాసు రూమ్ లోకి అనుమతించని జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ .. తల్లిదండ్రుల ఆవేదన






**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్లో తీవ్ర గోప్యంగా చోటుచేసుకున్న ఘటనపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫీజు చెల్లించలేదనే కారణంతో 4వ తరగతిలో చదువు తున్న నలుగురు విద్యార్థులను స్కూల్ సిబ్బంది క్లాసు రూమ్ లోకి అనుమతించని ఘటన వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే, విద్యార్థుల తల్లిదండ్రులు మీడియాతో మాట్లాడుతూ మొత్తం లక్ష ముప్పై వేల రూపాయల ఫీజులో లక్ష రూపాయలు ఇప్పటికే చెల్లించినప్పటికీ,మిగతా మొత్తం చెల్లించలేదని సిబ్బంది పిల్లలను లైబ్రరీ గదిలో ఉంచి మానసికంగా వేధించినట్లు ఆరోపణలు వచ్చాయి. అంతేకాకుండా స్కూలు ఫీజుల కొరకు తల్లిదండ్రులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు ఫీజు చెల్లింపుల కోసం పదేపదే ఫోన్ కాల్స్ చేయడము మరియు మెసేజ్ లు పంపించడం అదేవిధంగా లేట్ ఫీజు అంటూ అదనంగా డబ్బులు వసూలు చేయడం లాంటివి జరుగుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా,సిబ్బంది దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం.ఫీజు పూర్తిగా చెల్లించకపోతే విద్యార్థులను క్లాసులకు అనుమతించబోమని వారు స్పష్టంచేసినట్లు తల్లిదండ్రులు చెప్పారు.ఈ వ్యవహారం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, చిన్నారుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే విధంగా వ్యవహరిస్తోన్న పాఠశాల యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన : రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు చిట్కుల మహిపాల్ రెడ్డి...

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గ్రామ గ్రామన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని సమతవంతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సర్పంచులు ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి తెలిపారు.తూప్రాన్ మనోహరాబాద్ మండలాల గ్రామాలలోని జీడిపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అగ్రహారంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమము వట్టూరు , ఘనపూర్ గ్రామంలో సన్నబియ్యం , జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ చరిత్రలో సన్న బియ్యం పంపిణీ మహత్కార్యమని సన్నబియాని అమ్ముకోవద్దని తినాలని కోరారు ఈ కార్యక్రమంలో తూప్రాన్ మనోహరాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మల్లారెడ్డ మైనార్టీ నాయకులు జావిద్ పాషా మనోహరాబాద్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి మన్నే ధర్మేందర్, మండల ఆర్ఎంపి డాక్టర్ల సంఘం అధ్యక్షులు అప్సర్, వెంకటేష్, నరేష్, యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి నవీన్ ముదిరాజ్ గజ్వేల్ తాలూకా కాంగ్రెస్ సేవా అధ్యక్షులు కృష్ణారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ రఘుపతి మాజీ అనిల్ రెడ్డి కార్తీక్ నాగరాజు రమేష్ అప్సర్ గణేష్ గౌడ్ నరేన్ రెడ్డి నరసింహులు సత్యనారాయణ ఇర్ఫాన్ రామస్వామి నర్సింగ్ రమేష్ సమీర్ అజార్ గౌతమ్ రంగాచారి రాజు నీలగిరి వట్టూరు అగ్రహారం గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలు పన్నులను తగ్గించాలంటూ ర్యాలీ..

### మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్






**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** అడ్డగోలుగా పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని కోరుతూ గత సంవత్సరం బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించి తూప్రాన్ డిఎస్పి కి వినతిపత్రం ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ తమపై గత సంవత్సరం ఆగస్టు 27న భారతీయ నాగరిక సురక్ష సంహిత సెక్షన్126(2),295, తప్పుడు కేసులు పెట్టి తమకు ఈనెల 11న పోలీస్ స్టేషన్లో హాజరుకావాలని నోటీసులు ఇచ్చారని ఇలాంటి కేసులకు భయపడేది లేదని ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధమని తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీంద్ర గౌడ్ అన్నారు .మున్సిపల్ పనుల పెంపుపై నమోదైన కేసు పై తూప్రాన్ పోలీస్ స్టేషన్లో 19 మంది అరెస్టు అయిన సందర్భంగా ఆయన తూప్రాన్ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు వందల రూపాల ఉన్న ఇంటి పన్నును వేల రూపాయలు చేశారని ఆయన మాట్లాడుతూ పన్నుల పెంపుపై త్వరలో వివరాలతో ఉద్యమం చేయనున్నట్లు తెలిపారు పన్నుల పెంపు పై పార్టీలకతీతంగా ఉద్యమానికి రావాలని అన్నారు ప్రజలను పీడిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎన్నోఏళ్ళ ఉండదని రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు శాంతియుత ర్యాలీ తీస్తున్న తమపై అక్రమ కేసు ను మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఒత్తిడితో పోలీసులు పెట్టారని అక్రమ కేసులకు బెదిరితే లేదని పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకట్ గౌడ్, సత్య లింగం, తలారి మల్లేష్ ,దుర్గారెడ్డి, మైనార్టీ నాయకులు సత్తార్ ,శ్రీకాంత్ చారి, నర్సింహారెడ్డి ,శివ ,ఇమ్రాన్, అంజయ్య, ఉస్మాన్, బాలరాజు, శ్రీనివాస్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన జై బాపు జై భీమ్ జై సంవిధాన్...

### రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ : మహిపాల్ రెడ్డి





**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** గ్రామ గ్రామన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని సమతవంతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సర్పంచులు ఫోరం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల మహిపాల్ రెడ్డి తెలిపారు.తూప్రాన్ మనోహరాబాద్ మండలాల గ్రామాలలోని జీడిపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అగ్రహారంలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమము వట్టూరు , ఘనపూర్ గ్రామంలో సన్నబియ్యం,జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశ చరిత్రలో సన్న బియ్యం పంపిణీ మహత్కార్యమని సన్నబియాని అమ్ముకోవద్దని తినాలని కోరారు .ఈ కార్యక్రమంలో తూప్రాన్ మనోహరాబాద్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి మల్లారెడ్డ మైనార్టీ నాయకులు జావిద్ పాషా మనోహరాబాద్ మండలం ఉప సర్పంచ్ల ఫోరం మాజీ ప్రధాన కార్యదర్శి మన్నే ధర్మేందర్, మండల ఆర్ఎంపి డాక్టర్ల సంఘం అధ్యక్షులు అప్సర్, వెంకటేష్, నరేష్, యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి నవీన్ ముదిరాజ్ గజ్వేల్ తాలూకా కాంగ్రెస్ సేవా అధ్యక్షులు కృష్ణారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి సత్యనారాయణ రఘు పతి మాజీ అనిల్ రెడ్డి కార్తీక్ నాగరాజు రమేష్ అప్సర్ గణేష్ గౌడ్ నరేన్ రెడ్డి నరసింహులు సత్యనారాయణ ఇర్ఫాన్ రామ స్వామి నర్సింగ్ రమేష్ సమీర్ అజార్ గౌతమ్ రంగాచారి రాజు నీలగిరి వట్టూరు అగ్రహారం గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయాలి రాష్ట్ర గోరక్ష దళ్ మెంబర్ గొంగు పల్లి రాఘవేందర్



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:**విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవం సందర్భంగా ఈ నెల 12న నిర్వహిస్తున్న వీర హనుమాన్ విజయయాత్ర విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర గోరక్షదళ్ మెంబెర్ గుంగుపల్లి రాఘవేందర్ మంగళవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హిందూ బంధువులంతా సంకటితమై హనుమత్ బ్రహ్మోత్సవం న హిందూ శక్తి చాటాలన్నారు. హిందువుల పట్ల జరుగుతున్న అరాచకాలపై ఆయన విచారణ చెందారు. అందుకు హిందువుల సత్తా చాటేందుకు ఈనెల 12న విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చేవెళ్ల నగరంలో జరిగే శోభాయాత్రలో హిందువులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## దామ్మాయిగూడ వర్డ్ పనుల కై ఎంపీ నిధుల కేటాయింపు..ఎంపీ ఇటేల రాజేందర్..



**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్:**మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడ పురపాలక సంఘంలోని పలు కాలనీల అభివృద్ధి పనులు కై రోడ్లు, డ్రైనేజీల కొరకు 17 కాలనీలా వర్క్ ప్రపోసల్స్ బడ్జెట్ కమిషనర్,డిఈ నుండి తీసుకోవడం జరిగింది. ఈ ప్రపోజల్ ని జిల్లా నాయకులు గాలి సంపత్ యాదవ్ బిజేపీ మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్కి విన్నవించా రు. ఎంపీ నిధుల నుండి త్వరితగతిన నిధులు విడుదల చేయాలని ఎంపీ ఇటేల రాజేందర్ కోరారు.ఇట్టి పనులకు వెనువెంటనే శ్రీకారం చుడతానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు కుత్రోజు శేఖర్చారి,తోట నరేష్ పటేల్, గోవర్ధన్ రెడ్డి మరియు కార్యకర్తలు రావడం జరిగింది.

## పేదలకు వరం సీఎం సహాయనిధి...

### ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



**తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ :** పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం అని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆదుకుం టుందని ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తెలిపారు. తూప్రాన్ మండలం యావాపూర్ కు చెందిన కొత్త లక్ష్మీ నర్సమ్మ 27,000, జొన్న తార ప్రసన్న 7500 ,తార ప్రసన్న 17000, చేబర్తి గుర్రాల ప్రవీణ్ 24,000, దాచారం నిమ్మ కరుణాకర్ 13000 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మండల టిఆర్ఎస్ అధ్యక్షులు బాబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలు



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:**నల్లవల్లి ప్యారానగర్ డంప్‌యార్డ్‌కు వ్యతిరేకంగా మంగళ వారం గుమ్మడిదల మండల కేంద్రంలో రిలే నిరాహారదీక్ష 63వ రోజుకు చేరుకున్నది. రిలే నిరాహార దీక్షలో గుమ్మడిదల గ్రామస్తులు ఆనంద్, సత్యనారాయణ, శంకర్ రావు, ఏవీ. రమణ, సీతారాం సంఘీభావం తెలిపారు నిరసన దీక్షలో మండల జేఎసిసభ్యులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, చిమ్ముల నరసింహారెడ్డి,అమ్మగారి సదానందరెడ్డి,లలిత,రమణరెడ్డి,బిక్షపతి తదితరులు ఉన్నారు.

## పసుపుతో ఇంటి చిట్కాలు.. ఏయే వ్యాధులకు దీన్ని ఎలా ఉపయోగించాలంటే..?

పసుపును ఎంతో పూర్వ కాలం నుంచే భారతీయులు తమ వంటి ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. సుమారుగా 3వేల ఏళ్ల కిందటి నుంచే పసుపు వాడకం ఉందని చరిత్ర చెబుతోంది. పసుపును వంటల్లో వేస్తే చక్కని రుచి, రంగు వస్తాయి. పసుపు క్రిమి సంహారిణిగా పనిచేస్తుంది. ఇది క్రిములను నాశనం చేస్తుంది. ఇంకా ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు పసుపులో ఉంటాయి. పసుపును కేవలం వంటి ఇంటి పదార్థంగానే కాక పలు అనారోగ్య సమస్యలను తగ్గించే ఔషధంగా కూడా ఉపయోగించవచ్చు. పసుపులో ప్రోటీన్లు, పీచు, నియాసిన్, విటమిన్లు సి, ఇ, కె, సోడియం, పొటాషియం, క్యాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. పసుపు యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది.పసుపు, జామ ఆకులను కలిపి నూరి మిశ్రమంగా చేసి దాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గుతాయి. రాత్రి పూట గోరు వెచ్చని పాలలో కాస్త పసుపు కలిపి రోజూ తాగితే శరీరంలో అధికంగా ఉన్న కఫం కరుగుతుంది. ముఖ్యంగా గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దీని వల్ల శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి గాలి సరిగ్గా ఆడుతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. పసుపును రోజూ పావు టీస్పూన్ మోతాదులో తింటే రక్త శుద్ధి జరుగుతుంది. రక్తంలో ఉండే మలినాలు బయటకు పోతాయి. పసుపు, ఉప్పు, సున్నం కలిపి పట్టీలా కట్టు కడుతుంటే నొప్పులు, బెణుకుల నుంచి త్వరగా కోలుకుంటారు.

# ఫిషింగ్ దాడులురక్షించుకునే మార్గాలు

ఫిషింగ్ అనేది ఒక సోషల్ ఇంజనీరింగ్ స్కామ్, దీనికి పాల్పడే మోసగాళ్లు మీకు సంబంధించిన సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని మీరే బయట పెట్టేలా చేస్తారు లేదా మాల్వేర్‌ను మీ పరికరంలో డౌన్‌లోడ్ చేయడానికి దారితీసే హానికరమైన లింక్‌లను మీరే క్లిక్ చేసేలా మోసం చేస్తారు. ఫిషర్లు (ఫిషింగ్‌కు పాల్పడే మోసగాళ్లు) సాధారణంగా మీ బ్యాంక్, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ లేదా ప్రభుత్వ సంస్థ వంటి చట్టబద్ధమైన సంస్థలు పంపించాయని అనిపించేలా, వాటిని పోలి ఉండే మోసపూరిత ఇమెయిల్‌లను ఉపయోగిస్తారు.అత్యవసరంగా ఆ మెయిల్‌ను చూడమని, వాటిలోని లింక్‌ను క్లిక్ చేయమని, అటాచ్‌మెంట్‌ను డౌన్‌లోడ్ చేయమని లేదా పాస్‌వర్డ్‌లు, డెబిట్ / క్రెడిట్ కార్డ్ నంబర్లు లేదా ఆధార్ క్రెడెన్షియల్స్ వంటి వ్యక్తిగత వివరాలను పంపమని మీలో కంగారు కలిగేలా చేయడమే ఆ మెయిల్ ముఖ్య ఉద్దేశం. ఫిషింగ్ దాడులు తరచుగా జరుగుతున్నాయి,ఇమెయిల్‌లు, టెక్స్ట్ మెసేజ్‌లు, ఫోన్ కాల్స్ ద్వారా భారతీయులే లక్ష్యంగా ఫిషర్లు దాడి చేస్తున్నారు. భారతదేశంలో డిజిటల్ సర్వీస్‌లను పొందడానికి ఎక్కువ మంది మొబైల్ పరికరాలనే ప్రధానంగా ఉపయోగిస్తున్నారు, అందుకే భారతదేశమే ఈ మోసాలకు ప్రధాన లక్ష్యంగా మారింది.ఫిషింగ్ ఇమెయిల్‌లను గుర్తించడం కోసం కొన్ని చిట్కాలు ఉన్నాయి, మీకు సంబంధించిన వివరాలు లేని, సాధారణ కంటెంట్ ఉన్న మెసేజ్‌ల విషయంలో జాగ్రత్తగా ఉండండి, అక్షరదోషాలు లేదా అసాధారణ అక్షరాలు ఉన్న మెసేజ్‌లు/మెయిల్‌లను పంపిన వారి మెయిల్ అడ్రస్‌ను జాగ్రత్తగా చెక్ చేయండి, వెంటనే స్పందించాలని మిమ్మల్ని ఒత్తిడి చేసే అత్యవసర కాల్స్ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండండి.అలానే, చట్టబద్ధమైన సంస్థలు ఇమెయిల్ ద్వారా సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని అరుదుగా అభ్యర్థిస్తాయి అనే విషయాన్ని గుర్తుంచుకోండి, మెయిల్‌లో వ్యాకరణ, అక్షర దోషాలు ఉంటే, అది ఫిషింగ్ దాడికి మోసగాళ్లు ప్రయత్నిస్తున్నారనడానికి బలమైన సూచిక అని తెలుసుకోండి. ఫిషింగ్‌ను తప్పించుకోవడం కోసం, అనూహ్యమైన ఇమెయిల్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి, విశ్వసనీయమైన సోర్స్‌ల నుండి వచ్చిన మెయిల్‌గా అనిపించినప్పటికీ, దానిలో ఉన్న లింక్‌లపై క్లిక్ చేయకండి,దీనికి బదులుగా మీ బ్రౌజర్‌లో ఆ వెబ్‌సైట్ అడ్రస్‌ను మాన్యువల్‌గా టైప్ చేసి చెక్ చేయండిబీ తెలిసిన మార్గాల (కాంటాక్ట్ నంబర్ లేదా మెయిల్) ద్వారా సంస్థలను నేరుగా సంప్రదించి, మీకు మెయిల్ పంపినవారి వివరాలను వెరిఫై చేయండి, అలానే మీ సాఫ్ట్‌వేర్ మెరుగ్గా ఫిషింగ్‌ను గుర్తించేలా యాంటీవైరస్, వెబ్ బ్రౌజర్‌లను నిరంతరం అప్‌డేట్ చేస్తూ ఉండండి. %హామీ% లేదా వాయిస్ వంటి పలు మార్గాల ద్వారా ఫిషింగ్ జరగవచ్చు.%హామీ% ఫిషింగ్, దీన్ని స్మిషింగ్ అని కూడా పిలుస్తారు, ఈ రకమైన మోసంలో స్కామర్లు బాధితులను బురిడీ కొట్టించడం కోసం టెక్స్ట్ మెసేజ్‌ల ద్వారా హానికరమైన లింక్‌లను పంపి, వాటిని బాధితులే క్లిక్ చేసేలా లేదా వ్యక్తిగత సమాచారాన్ని బాధితులే స్వయంగా వెల్లడించేలా పన్నాగాలు పన్నుతారు. వారు డెలివరీ సర్వీస్‌లకు చెందిన వాళ్లమని, బ్యాంక్ తరఫున మాట్లాడుతున్నామని నటించవచ్చు లేదా మీరు




బహుమతి గెలుచుకున్నారని కూడా అబద్ధాలు చెప్పవచ్చు. స్మిషింగ్ స్కామ్‌లో తరచుగా ప్యాకేజీ డెలివరీ అడ్రస్‌ను నిర్ధారించాలని నమ్మబలుకుతూ నకిలీ ప్యాకేజీ డెలివరీ నోటిఫికేషన్లు పంపడం, అకౌంట్ వెరిఫికేషన్ ముసుగులో మోసపూరిత ఉద్దేశంతో %ూూ%లు లేదా వ్యక్తిగత డేటాను అభ్యర్థించడం, అలానే పోటీలో గెలిచారని లేదా బహుమతిని పొందారని అబద్ధాలు చెప్పి, అసలు ఉనికిలోనే లేని రివార్డులను క్లెయిమ్ చేసుకోండి అంటూ బాధితులను ప్రేరేపించడం వంటివి జరుగుతాయి.వాయిస్ ఫిషింగ్, దీన్ని విషింగ్ అని కూడా పిలుస్తారు, ఇది ఇంకో రకమైన స్కామ్, దీనిలో నేరస్థులు బాధితులకు ఫోన్ చేసి, వారిని మోసగించి రహస్య సమాచారాన్ని బయటపెట్టేలా చేస్తారు. మోసగాళ్లు తరచుగా టెక్నికల్ సహాయం అందిస్తామని నమ్మిస్తారు, ప్రభుత్వ సంస్థ ప్రతినిధులు లేదా కష్టాల్లో ఉన్న కుటుంబ సభ్యుల వలె నటిస్తారు. మీ వ్యక్తిగత సమాచారం లేదా ఆర్థిక వివరాలను తెలిపేలా మిమ్మల్ని మోసగించడం కోసం సోషల్ ఇంజనీరింగ్ వ్యూహాలను వాళ్లు ఉపయోగిస్తారు.చట్టబద్ధమైన సోర్స్‌ల నుండి కాల్ చేస్తున్నామని నమ్మించి, మోసగించడం కోసం కాలర్ ఐడి స్పూఫింగ్‌ను వాడటం, హ్యాక్‌కు గురైన అకౌంట్లు లేదా పే చేయాల్సిన పన్నులను క్లెయిమ్ చేయాలని చెబుతూ, తప్పకుండా స్పందించాల్సిన అవసరాన్ని కల్పించేలా భావోద్వేగాన్ని నియంత్రించే వ్యూహాలు అమలు చేయడం, అలానే గుర్తింపు వెరిఫికేషన్ పేరుతో పాస్‌వర్డ్‌లు, పిన్‌లు లేదా %ూూ%లు వంటి సున్నితమైన సమాచారాన్ని బయట పెట్టే విధంగా వ్యక్తులను మోసగించడం వంటి సోషల్ ఇంజనీరింగ్ పద్ధతులు ఈ విషింగ్ స్కామ్‌లలో ఉంటాయి.మీరు ఫిషింగ్ స్కామ్‌ల బారిన పడకుండా మిమ్మల్ని రక్షించుకోవడం కోసం ఫోన్‌పే సైబర్ భద్రతా నిపుణులు కొన్ని కీలకమైన చిట్కాలను తెలిపారు.స్మిషింగ్‌ను నివారించడం కోసం అనుమానాస్పద టెక్స్ట్ మెసేజ్‌ల్లోని లింక్‌లను క్లిక్ చేయకండి, తెలిసిన నంబర్ల నుండి వచ్చినట్లుగా అనిపించే లింక్‌లను కూడా క్లిక్ చేయకండి, టెక్స్ట్ మెసేజ్‌లకు రిప్లై ఇచ్చేటప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పుడూ పంపకండి, ఎందుకంటే చట్టబద్ధమైన సంస్థలు %హామీ% ద్వారా సున్నితమైన డేటాను అభ్యర్థించవు,అలానే స్మిషింగ్ మోసాల బారిన పడకుండా నియంత్రించడం కోసం అనుమానాస్పద నంబర్లను ముందుగానే బ్లాక్ చేయండి. విషింగ్ స్కామ్‌లను తప్పించుకోవడం కోసం, ఫోన్ ద్వారా బ్యాంకింగ్ వివరాలు లేదా %ూూ%లను ఎప్పుడూ ఎవరికీ చెప్పకండి, ముఖ్యంగా ఆర్థిక సంస్థల తరఫున మాట్లాడుతున్నానంటూ చెప్పుకునే గుర్తింపు లేని కాలర్లు మీకు ఫోన్ చేసినప్పుడు, అలానే ఆ కాల్ చట్టబద్ధత గురించి మీకు అనుమానం వచ్చినప్పుడు, వెంటనే ఫోన్ కట్ చేసి, ఆ సంస్థ అధికారిక కస్టమర్ సర్వీస్ నంబర్‌కు కాల్ చేసి, నేరుగా సంస్థను సంప్రదించండి.మోసం చేసే పద్ధతులు వేర్వేరుగా ఉన్నప్పటికీ, ఫిషింగ్, స్మిషింగ్, విషింగ్ అన్నీ కూడా భావోద్వేగాల నియంత్రణపైనే ఆధారపడి ఉంటాయి.అవి మన నమ్మకాన్ని, భయాన్ని లేదా అత్యుత్సాహాన్ని ఉపయోగించుకుని, మన ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా మనమే ప్రవర్తించేలా మోసగిస్తాయి. ఈ స్కామ్‌లు ఎలా జరుగుతాయో అర్థం చేసుకోవడం ద్వారా, అలానే సురక్షితమైన ఆన్‌లైన్ అలవాట్లను పాటించడం ద్వారా, మీరు బాధితులయ్యే ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. స్కామ్‌లకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోండి, అప్రమత్తంగా ఉండండి, అలానే స్కామ్‌ల బారిన పడకండి!ఫోన్‌పేలో మీరు అలాంటి స్కామ్‌కు గురైతే, వెంటనే ఫోన్‌పే యాప్ ద్వారా లేదా కస్టమర్ కేర్ నంబర్ కాల్ చేసి లేదా ఫోన్‌పే అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్‌కు సమాచారమిచ్చి, ఆ స్కామ్‌ల గురించి తెలపవచ్చు. చివరగా, మీరు సమీపంలోని సైబర్ క్రైమ్ సెల్‌లో మోసం గురించి ఫిర్యాదు చేయవచ్చు లేదా వెళ్లి, ఆన్‌లైన్‌లో ఫిర్యాదును రిజిస్టర్ చేయవచ్చు సంప్రదించవచ్చు.

# నేడు కెకెఆర్ తో లక్నో జెయింట్స్
## సిఎస్కే తో పంజాబ్ కింగ్స్ పోరు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ టఐపీఎల్ఉ 2025 లో భాగంగా నేడు అదిరిపోయే రెండు మ్యాచ్ లు జరగనున్నాయి. దీంతో ఈ రోజంతా క్రికెట్ ఫ్యాన్స్ చూసినోళ్లకు చూసినంత ఎంజాయ్. రెండు మ్యాచ్ లు వేర్వేరు చోట్ల.. వేరువేరు సమయాలలో జరుగుతున్నందున క్రికెట్ అభిమానులు తనివితీరా మైదానంలో తమ అభిమాన ఆటగాళ్లను చూసే వీలుంది. మొదటి మ్యాచ్ కలకత్తాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్ కలకత్తా నైట్ రైడర్స్ జట్ల మధ్య జరుగుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3.30కి ప్రారంభం కానుంది. ఇక రెండవ మ్యాచ్ చండీఘడ్ లో చెన్నై సూపర్ కింగ్స్ పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరుగుతుంది. రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ఆరంభం కానుంది.అయితే మంగళవారం రోజు రెండు మ్యాచ్ లు ఎందుకంటే..? ఈ 18వ సీజన్ షెడ్యూల్ లో స్వల్ప మార్పులు జరిగాయి. కలకత్తా నైట్ రైడర్స్ లక్నో సూపర్ జెయింట్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ తేదీ మారింది. షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 6 ఆదివారం రోజున ఈడెన్ గార్డెన్స్ లో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ జరగాల్సింది.కానీ అదే రోజున శ్రీరామనవమి వేడుకలు జరగడంతో అటు శ్రీరాముడి శోభాయాత్ర, ఇటు మ్యాచ్ కి పోలీసులు భద్రత కల్పించాల్సి వచ్చింది. దీంతో కలకత్తా పోలీసులు బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ కి లేఖ రాశారు. దయచేసి మ్యాచ్ తేదీ మార్చాలని లేఖలో కోరారు. దీంతో ఆరోజు జరగాల్సిన మ్యాచ్ ని ఏప్రిల్ 8 టనేటికీఉ వాయిదా వేశారు. ఈ క్రమంలోనే మంగళవారం రోజు టనేడుఉ రెండు మ్యాచ్లు జరగనున్నాయి.ఇక ఈరోజు జరగబోయే రెండు మ్యాచ్ లలో మొదటి మ్యాచ్ అయిన కలకత్తా లక్నో గురించి మాట్లాడుకుంటే.. ఈ ఇరుజట్ల ప్రదర్శన మిశ్రమంగా ఉంది. ఈ ఇరుజట్లు ఇప్పటివరకు రెండు మ్యాచ్లలో గెలిచి.. మరో రెండు మ్యాచ్లలో ఓటమిని చవిచూశాయి. ఇటువంటి పరిస్థితిలో ఉత్కంఠ మ్యాచ్ చూడవచ్చు. కలకత్తా తరఫున ఆండ్రీ రస్సెల్, సునీల్ నరైన్, డికాక్ వంటి గొప్ప ఆటగాళ్లు ఉన్నారు. ఇక లక్నోలో కూడా చాలామంది దిగ్గజ ఆటగాళ్లు ఉన్నారు.కోల్‌కతా వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ గురించి మాట్లాడుకుంటే, రెండు జట్ల ప్రదర్శన మిశ్రమంగా ఉంది. ఇప్పటివరకు ఇరు జట్లు రెండు మ్యాచ్‌ల్లో గెలిచి, రెండు ఓడిపోయాయి. ఇటువంటి పరిస్థితిలో ఉత్కంఠ మ్యాచ్ చూడొచ్చు. కేకేఆర్ తరపున సునీల్ నరైన్, ఆండ్రీ రస్సెల్, డి కాక్ వంటి గొప్ప ఆటగాళ్ళు ఉన్నారు. లక్నోలో కూడా చాలా మంది దిగ్గజ ప్లేయర్లు ఉన్నారు.ఐపీఎల్‌లో ఇప్పటివరకు కోల్‌కతా నైట్ రైడర్స్ , లక్నో సూపర్ జెయింట్స్ మొత్తం 5 మ్యాచ్‌లు ఆడగా, అందులో కేకేఆర్ 2 మ్యాచ్‌లు, లక్నో 3 మ్యాచ్‌ల్లో గెలిచింది. ఇక్కడ లక్నో సూపర్ జెయింట్స్ జట్టు కోల్‌కతా కంటే కొంచెం ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది.

పంబాబ్ కు పరీక్షే ..ఇక రెండవ మ్యాచ్ పంజాబ్ చెన్నై మధ్య ఉంది. పంజాబ్ జట్టు తన సొంత మైదానంలో వరుసగా రెండవ మ్యాచ్ ఆడబోతోంది. చివరి మ్యాచ్ లో ఇక్కడ ఓటమిని ఎదుర్కొంది పంజాబ్. ఈ నేపథ్యంలో ఈసారి కచ్చితంగా గెలుపొందాలని వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా మూడు మ్యాచ్లలో ఓడిపోయింది. ఈ నేపథ్యంలో తిరిగి గెలుపు బాట పట్టాలని కోరుకుంటుంది. ఐపీఎల్ లో ఇప్పటివరకు పంజాబ్ %-% చెన్నై మధ్య జరిగిన అన్ని మ్యాచ్లలో చెన్నై ఆదిక్యంలో ఉంది. ఈ ఇరుజట్లు మొత్తం 30 మ్యాచ్లలో తలపడగా.. చెన్నై 16 మ్యాచ్లలో, పంజాబ్ 14 మ్యాచ్లలో గెలుపొందాయి. ఇక్కడ చివరి మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈసారి జట్టు ఖచ్చితంగా గెలవాలని కోరుకుంటుంది. మరోవైపు చెన్నై వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఇటువంటి పరిస్థితిలో, తిరిగి రావాలని కోరుకుంటోంది.కోల్‌కతా వర్సెస్ లక్నో మధ్య జరిగిన మ్యాచ్‌లో కేకేఆర్ పైచేయి సాధించింది. సొంత మైదానం కేకేఆర్‌కు కలిసివచ్చే ఛాన్స్ ఉంది. రెండవ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు చెన్నై ఆధిపత్యం చెలాయించగలదు. మరోవైపు చెన్నై జట్టు అంత లయలో కనిపించడం లేదు. ఏది ఏమైనా మైదానంలో ఆటగాళు ఆడేతీరుబట్టే గెలుపు ఓటములుంటాయి.

# మా కావ్య పాపను ఏడిపించారు
## కదరా..మీరేం బాగుపడతారు



కావ్య మారన్ .. ఈ పేరు తెలియని క్రికెట్ అభిమాని ఉండరు. ఎందుకంటే క్రికెట్‌ను ఫాలో అయ్యేవారికి కావ్య మారన్ సుపరిచితురాలే. ముఖ్యంగా ఐపీఎల్‌ను ఇష్టపడేవారికి కావ్య మారన్ తెలియకుండా ఉండరు.సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ఓనర్ కావ్య మారన్ అనే సంగతి అందరికి తెలిసిన విషయమే.. ఐపీఎల్‌తో కావ్యా మారన్ బాగా పాపులారిటీ సంపాదించుకున్నారు. అభిమానులు ఆమెను ముద్దుగా కావ్య పాప అని పిలుచుకుంటారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్‌లు జరిగిన ప్రతిసారి స్టాండ్స్‌లో కూర్చొని జట్టును ఎంకరేజ్ చేస్తుంటారామె.కావ్య భావోద్వేగాలు కూడా క్రికెట్ అభిమానులను ఇట్టే ఆకట్టుకుంటాయి. హైదరాబాద్ టీం గెలిచినా, ఓడినా కావ్య పాప ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ అన్ని ఇన్ని కావు. సన్‌రైజర్స్ హైదరాబాద్ టీంను ఇష్టపడే వారు ఉన్నారో లేదో కాని.. కావ్య మారన్‌ని ఇష్టపడని వారుండరు. కావ్య మారన్ కోసమే సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచులు చూసే వారి కూడా ఉన్నారంటే ఆమె ఫాలోయింగ్ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు.ఇక ఈ ఏడాది జరుగుతున్న ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ పేలవంగా ఆడుతోంది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుస మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. ఐదు మ్యాచ్‌లు ఆడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీం, అందులో ఒక దానిలో మాత్రమే విజయం సాధించింది. నాలుగు వరుస పరాజయాలతో సన్‌రైజర్స్ పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. ఈ ఏడాది ఐపీఎల్ విన్నర్ అవుతుందని భావించిన సన్‌రైజర్స్ ఇలా వరుసగా ఓడిపోవడంతో అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఆ జట్టు ఓనర్ కావ్య మారన్ పూర్తి నిరాశలో మునిగిపోయారు.వాస్తవానికి గతంలో ఎప్పుడు లేనంత క్రేజ్ సన్‌రైజర్స్ టీంకు వచ్చింది. చాలామంది అభిమానులు సన్‌రైజర్స్ టీంకు మద్దతుగా నిలిచారు. కానీ సన్‌రైజర్స్ ఆటగాళ్లు మాత్రం అంచనాలను అందుకోవడంలో విఫలం అయ్యారు.

## లక్నో వీరబాదుడు కెకె ఆర్ కు భారీ టార్గెట్



కోల్ కతా కోల్ కతా నైట్ రైడర్స్ తో జరుగుతున్న మ్యాచ్ లో లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్ లు రెచ్చిపోయారు.. కోల్ కతా స్వంత గ్రౌండ్లో లక్నో బ్యాటర్ లు ధనాధన్ బ్యాటింగ్ చేశారు.. వచ్చిన వాళ్లు వచ్చినట్లు ఫోర్లు సిక్సర్లతో విరుచుకు పడ్డారు.. దీంతో నిర్ధారిత 20 ఓవర్లలో లక్నో మూడు వికెట్ల 238 పరుగులు చేసింది. కె కె ఆర్ ఈ మ్యాచ్ లో గెలువాలంటే 239 పరుగులు చేయాల్సి ఉంది.విండీస్ బ్యాటర్ నికోలస్ పూరన్ సిక్సర్లు, ఫోర్లతో చివరి ఓవర్లలో స్కోర్ బోర్డును పరుగులెత్తించాడు అతడు 36 బంతులలో 8 సిక్స్ లు, 7 ఫోర్లతో 87 పరుగులు చేసి నాటౌట్ గా ఉన్నాడు. ఈ మ్యాచ్ లో 45 బంతులలో 81 పరుగులు చేసిన మార్ష్ ను ఆండ్రూ రస్సెల్ ఔట్ చేశాడు.. మార్ష్ స్కోర్ లో ఆరు ఫోర్లు, అయిదు సిక్స్ లు ఉన్నాయి. రెండో వికెట్ గా మార్క్రమ్ 47 పరుగులు చేసిన అనంతరం హర్షిత్ రాణా బౌలింగ్ లో పెవిలియన్ కు చేరాడు.. హర్షిత్ బౌలింగ్ లోనే సమద్ కూడా మూడో పెవిలియన్ కు చేరాడు.. సమద్ 6 పరుగులు చేశాడు.కె కె ఆర్ బౌలర్లలో హర్షిత్ రాణాకు రెండు వికెట్లు, రస్సెల్ కు ఒక వికెట్ దక్కాయి.

# డేంజరస్ ప్లేయర్‌కు బిగ్ షాక్.. టీం నుంచి గెట్ అవుట్

సన్ రైజర్స్ హైదరాబాద్ స్టార్ ప్లేయర్ హెన్రిచ్ క్లాసెన్‌కు బిగ్ షాక్ తగిలింది. సౌత్ ఆఫ్రికా క్రికెట్ బోర్డు హెన్రిచ్ క్లాసెన్‌కు షాక్ ఇచ్చింది. సౌత్ ఆఫ్రికా క్రికెట్ బోర్డు 2025-26 సీజన్‌కు గాను ప్రకటించిన ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్టుల జాబితాలో హెన్రిచ్ క్లాసెన్ పేరు లేదు. క్లాసెన్ టెస్ట్ క్రికెట్ నుండి ఇదివరకే రిటైర్ అయ్యాడు. అతను ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న %ు%20 లీగ్‌లపై ఎక్కువగా దృష్టి పెట్టాలని భావిస్తున్నాడు. దీనిలో భాగంగానే అతను టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ అయ్యాడు.టీ20 ప్లేయర్‌గా క్లాసెన్‌కు మంచి గుర్తింపు ఉంది.

అయితే క్లాసెన్ గత కొంతకాలంగా తన స్థాయికి తగ్గట్టు రాణించలేకపోతున్నాడు. వన్డే, టీ20ల్లో



పెద్ద ప్రభావం చూపించలేపోతున్నాడు. ఈ కారణంగానే అతన్ని సెంట్రల్ కాంట్రాక్ట్ నుంచి సౌత్ ఆఫ్రికా క్రికెట్ బోర్డు తప్పించినట్టు తెలుస్తోంది.వన్డే , టీ20ల జాబితాలో కూడా క్లాసెన్ పేరు లేకపోవడం క్రికెట్ అభిమానులకు ఆశ్చర్యం కలిగించింది. ఈ లీగ్‌లు సౌత్ ఆఫ్రికా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌ల సమయంలో కూడా ఉండవచ్చు. డేవిడ్ మిల్లర్ , రాస్సీ వాన్ డెర్ డస్సెన్‌లకు హైబ్రిడ్ కాంట్రాక్టులను ఇచ్చింది. ఈ కాంట్రాక్టు ద్వారా వారు కొన్ని ద్వైపాక్షిక సిరీస్‌లు , %×జజ% టోర్నమెంట్‌లకు అందుబాటులో ఉంటారు.మిగిలిన సమయాల్లో లీగ్‌లలో ఆడవచ్చు. అయితే క్లాసెన్‌కు ఇలాంటి ఆఫర్ ఇచ్చారా లేదా అనే దానిపై స్పష్టత లేదు.%జూూ% ఒక ప్రకటనలో క్లాసెన్ భవిష్యత్తు గురించి చర్చలు జరుగుతున్నాయని, తుది నిర్ణయం త్వరలో తీసుకుంటామని తెలిపింది. దీంతో అతను పూర్తిగా కాంట్రాక్ట్ నుండి తొలగించబడకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. క్లాసెన్ ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్నాడు.సన్‌రైజర్స్ హైదరాబాద్ టీంలో క్లాసెన్ కీలక ఆటగాడుగా కొనసాగుతున్నాడు. ఐపీఎల్ వేలంలో రూ.23 కోట్లకు సన్‌రైజర్స్ అతన్ని రిటైన్ చేసుకుంది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టీం వరుస ఓటములతో డీలా పడింది. క్లాసెన్ కూడా పెద్దగా రాణించకలేకపోతున్నాడు. ఇటువంటి తరుణంలోనే సొంత జట్టులో అతను స్థానం కోల్పోవడం సంచలనంగా మారింది.

# మంగళవారం.. ఐపీఎల్ డబుల్ హెడర్.. అత్యంత అరుదు..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటేనే మజా మజా లీగ్.. సరదాగా పాప్ కార్న్ తింటూ.. ఎంజాయ్ చేస్తూ చూసే ధనాధన్ క్రికెట్.. అందుకే ఐపీఎల్ డబుల్ హెడర్ (రెండేసి మ్యాచ్ లు)లు ఎక్కువగా సెలవు రోజులైన శని, ఆదివారాల్లో మాత్రమే ఉంటాయి. ఎక్కువశాతం ఆదివారాల్లోనే రెండు మ్యాచ్ లు జరుగుతుంటాయి. మూడేళ్ల నుంచి రెండు టీమ్ లు పెరిగినందున శనివారాలు కూడా డబుల్ హెడర్ లు నిర్వహిస్తున్నారు.మెగా వేలంతో ఈ ఏడాది అనేక నిబంధనలు, మార్పులు, సంచలనాలతో ముందుకొచ్చిన ఐపీఎల్ లో ఓ అనూహ్య మార్పు కూడా చోటుచేసుకుంది. ఎన్నడూ లేనివిధంగా వంగళవారం డబుల్ హెడర్ లు జరగనున్నాయి.మంగళవారం కోల్ కతా నైట్ రైడర్స్-లక్నో సూపర్ జెయింట్స్ మధ్య మధ్యాహ్నం మ్యాచ్ జరగనుంది. సాయంత్రం పంజాబ్ కింగ్స్-చెన్నై సూపర్ కింగ్స్ తలపడనున్నాయి.నాలుగు మ్యాచ్ లు ఆడి రెండు నెగ్గిన కోల్ కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్‌ఎస్జీ)లు కోల్ కతాలో తలపడనున్నాయి. మూడు మ్యాచ్ లు ఆడి రెండు గెలిచిన పంజాబ్.. నాలుగు మ్యాచ్ లు ఆడి ఒకటే నెగ్గిన చెన్నై జట్లు పంజాబ్ లోని ముల్లాన్ పూర్ లో ఆడనున్నాయి.మిస్టరీ స్పిన్నర్ల సమరం..వాస్తవానికి కోల్ కతా-లక్నో మ్యాచ్ ఆదివారమే జరగాల్సి ఉంది. అయితే, శ్రీరామ నవమి కారణంగా రెండు రోజులు వాయిదా వేశారు. ఇక ఈ మ్యాచ్ లో మిస్టరీ స్పిన్నర్ల సమరం అని చెప్పుకోవాలి. కోల్ కతా తురుపుముక్క సునీల్ నరైన్. అతడి తరహాలోనే బౌలింగ్ యాక్షన్ ఈ లీగ్ లో లక్నో స్పిన్నర్ దిగ్వేష్ రాఠీ ఆకట్టుకుంటున్నాడు. ఇదీ మంగళవారం డబుల్ హెడర్ ల కథ.

## ఐపీఎల్ లో భువనేశ్వర్ కుమార్ సూపర్ రికార్డు

ఐపీఎల్ 2025లో ముంబైలోని వాంఖడే స్టేడియంలో థ్రిల్లింగ్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 12 పరుగులు తేడాతో ఓడించింది. విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్ అద్భుతమైన బ్యాటింగ్ తో పాటు భువనేశ్వర్ కుమార్ తో పాటు ఆ జట్టులోని బౌలర్లు ఈ విజయంలో కీలకపాత్ర పోషించారు. సీనియర్ స్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్ ఈ మ్యాచ్‌లో మరో ఐపీఎల్ బిగ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్‌గా ఘనత సాధించాడు. ఆర్సీబీ సాధించిన 222 పరుగుల టార్గెన్ ను అందుకునే క్రమంలో ముంబై టీమ్ 209/9 పరుగులకే పరిమితమైంది. చివరి ఓవర్లలో అద్భుతమైన బౌలింగ్ తో ఆర్సీబీ విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఆర్సీబీ 221 పరుగులు చేసింది. భారీగా టార్గెట్ తో బరిలోకి దిగి ముంబై టీమ్ విజయానికి 12 పరుగులు దూరంలో ఆగిపోయింది. ఈ మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 4



ఓవర్లలో 48 పరుగులు ఇచ్చి తిలక్ వర్మ వికెట్‌ను తీసుకున్నాడు.అద్భుతమైన బ్యాటింగ్ తో హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ తో ముంబై టీమ్ ను తిలక్ వర్మ విజయం వైపు నడిపించాడు కానీ, కీలక సమయంలో తిలక్ వర్మను భువనేశ్వర్ కుమార్ అవుట్ చేసిన తర్వాత మ్యాచ్ గమనం మారిపోయింది. ఈ వికెట్ తర్వాత భువనేశ్వర్ కుమార్ తన ఐపీఎల్ కెరీర్‌లో 184 వికెట్లను అందుకున్నాడు. దీంతో ఐపీఎల్ లో అత్యధిక వికెట్లు తీసుకున్న ఫాస్ట్ బౌలర్ డ్వేన్ బ్రావో 183 వికెట్ల రికార్డును భువీ అధిగమించాడు. ఐపీఎల్ లో అత్యధిక వికెట్లు తీసుకున్న టాప్-5 ఫాస్ట్ బౌలర్లు వీరేభువనేశ్వర్ కుమార్ ఇప్పటివరకు (ఏప్రిల్ 8, 2025) మొత్తం 179 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడి 184 వికెట్లు తీసుకున్నాడు. 27.28 బౌలింగ్ సగటుతో ఎకానమీ రేటు 7.58 గా ఉండటం విశేషం. ఐపీఎల్ లో భేవనేశ్వర్ కుమార్ బెస్ట్ బౌలింగ్ 5/19 వికెట్లు. ఐపీఎల్ లో అత్యధిక వికెట్లు తీసిన ఫాస్ట్ బౌలర్, మొత్తంగా అత్యధిక వికెట్లు తీసుకున్న మూడో బౌలర్. మొదటి రెండు స్థానాల్లో యుజ్వేంద్ర చాహల్ 206 వికెట్లు, పియూష్ చావ్లా 192 వికెట్లతో ఉన్నాడు.

